క్లుప్తంగా

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

కోయిల్‌కొండ: ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ముదిరాజ్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్లవల్లి అధ్యక్షుడిగా బోయిని శ్రీనివాసులు, వీరంపల్లి అధ్యక్షుడి ఎస్.రవికుమార్, పారుపల్లి అధ్యక్షుడిగా కావాలి రవికుమార్, అభంగపట్నం అధ్యక్షుడిగా సి.రవికుమార్, శేర్‌పల్లి అధ్యక్షుడిగా ఆంజనేయులు తదితరులు ఎన్నికయ్యారు. నారాయణ, వెంకటేష్, జగన్, గోపాల్, పెంటయ్య, గోపి, రమేష్, ఆంజనేయులు, నర్సిములు, కిష్టయ్య, కేశవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

50 లీటర్ల మద్యం స్వాధీనం

బాలానగర్: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మద్యం తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. వారి నుంచి 50 లీటర్ల మద్యాన్ని ఆదివారం మండల కేంద్రం నుంచి మోతీఘణాపూర్‌కు తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్‌చేసినట్లు వివరించారు.

వాహనాల తనిఖీ

గండేడ్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మహమ్మదాబాద్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. జానంపల్లి సమీపంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఆదివారం మహమ్మదాబాద్ ఎస్‌ఐ సురేష్ చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పాల్గొన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం వంటివి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు మెగా యూత్ ఫెస్టివల్

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రస్తుత సమాజంలో యువత దేవునికి దూరంగా ఉంటోందని.. అలాంటి వారిని దేవుని వైపు మళ్లించి వారి జీవితాల్లో ఉజ్జీవాన్ని నింపేందుకు సోమవారం జిల్లా కేంద్రంలో మెగా యూత్ రీటర్న్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రెవరెండ్ బీఎస్.పరంజ్యోతి తెలిపారు. ఆదివారం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్య అతిథులుగా వైజాగ్‌కు చెందిన అంతర్జాతీయ ముఖ్య ప్రసంగీకులు శామ్యూల్ కార్మోజీ హాజరవుతారని తెలిపారు. దేవయ్య, లక్ష్మన్న, భరత్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్లు సీజ్

నవాబుపేట: మండల సరిహద్దులో దుందుభీ వాగులో నుంచి ఇప్పటూర్, కారూర్ గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న సమాచారంతో ఆదివారం తెల్లవారుజామున వాటిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ పురుషోత్తం తెలిపారు. కాగా పోలీసులను చూసి టిప్పర్లు వదిలి డ్రైవర్లు పరారైనట్లు వివరించారు. కాగా కేసులు నమోదు చేసి టిప్పర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

చిన్నారెడ్డి సోదరికి నివాళి

అడ్డాకుల: మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి సోదరి విజయమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. కాగా ఆమె మృతదేహాన్ని కందూర్‌కు తరలించారు. ఆదివారం చిన్నారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డిలు సంతాపం వ్యక్తం చేశారు. విజయమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా జానంపేటకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రాజయ్య మృతి చెందడంతో గ్రామానికి వెళ్లి నివాళి అర్పించారు. నాగిరెడ్డి, శ్రీహరి, శివరాములు తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ఏర్పాటు

అడ్డాకుల: మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్సరి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండల సంఘం అధ్యక్షుడిగా ఎలుసరి మురహరి, గౌరవ అధ్యక్షుడిగా రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా అంజన్న, ఉపాధ్యక్షులుగా చిన్న బాలయ్య, సుబ్రమణ్యం, అలివేలు, కొండన్న, కార్యదర్శులుగా మన్నెం, శాంతయ్య, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా జగదీష్, లక్ష్మి, ప్రచార కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు తదితరులను ఎన్నుకున్నారు. పెద్ద బాలయ్య, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌క్వాస్‌కు పగిడ్యాల్ ఉపకేంద్రం

గండేడ్: నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ ప్రోగ్రాంకు పగిడ్యాల్ ఆరోగ్య ఉపకేంద్రం ఎంపికైంది. ఇక్కడ జాతీయ ప్రమాణాలతో కూడిన సదుపాయాలున్నాయి. 2021లో రూ. 25 లక్షలతో అధునాతన వసతులతో దీనిని నిర్మించారు. అన్ని రకాల వైద్యసేవలు అందించే తరహాలో నిర్మించడంతో ఓపీ కూడా బాగా పెరిగింది. ఇక్కడ ఒక ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లతోపాటు ఓ వైద్యాధికారిని నియమించారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎన్‌క్వాస్ ఎంపిక చేసారు. ఇందులో భాగంగా కేంద్ర వైద్య బృందం కమిటీ త్వరలో ఇక్కడ పర్యటించనుంది. సర్టిఫికెట్ వస్తే కేంద్రం నిధులతో దీనిని దీనిని నిర్వహించడంతో పాటు అవసరమైన మిగతా వైద్య సదుపాయాలు కల్పిస్తారని.. అయితే కేంద్ర బృందం ఎప్పుడ వస్తుందనేది ఖరారు కాలేదని గండేడ్ వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు.


జడ్చర్ల సాయినగర్‌లో..


దేవరకద్రలో..


ఆశిరెడ్డిపల్లిలో..


మూసాపేటలో ..


జిల్లాకేంద్రంలో ఊరేగింపుగా వస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం


జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలో వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా చోట్ల మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.

- జిల్లాకేంద్రంలోని బస్టాండు సమీపంలో రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వివిధ ఆలయాల్లో వేడుకలు ప్రారంభించారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ఉమాదేవి స్వర్ణకవచాలంకృత రూపంలో దర్శనమిచ్చారు. అంతకుముందు పట్టణ సంఘం కోశాధికారి తల్లం నాగరాజు నివాసం నుంచి అమ్మవారి ఆభరణాలు, పట్టువస్త్రాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా కొత్తగంజ్‌లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఊరేగింపుగా వచ్చి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ చంద్రమౌళిగుప్త, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- రాజాపూర్‌లోని శివసీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం మొదటిరోజు బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.
- నవాబుపేట మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ కృష్ణయ్య, దేవాలయ అధికారి మధనేశ్వర్‌రెడ్డిల సమక్షంలో ధ్వజారోహణం చేపట్టారు. కాకర్లపహాడ్ ప్రజలు పట్టువస్త్రాలు సమర్పించారు. వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచ్ జంగమ్మ, నర్సింహులు, గోపాల్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో, జై గణపతి యువజన సంఘం, లోకిరేవు వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో.. తదితర చోట్ల ఉత్సవాలు ప్రారంభించారు.
- భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో ఆదివారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.
- గండేడ్ మండలంలోని వెన్నాచేడ్, కొంరెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి, గండేడ్, రుసుంపల్లి, సల్కర్‌పేట్, పగిడ్యాల గ్రామాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి.
- జడ్చర్లలో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆర్యవైశ్యయువజన సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని శైలపుత్రిగా అలంకరించి పూజలు చేశారు. సాయినగర్ సకలదేవతల ఆలయం, గౌరిశంకర్‌కాలనీ తదితర చోట్ల వేడుకలు నిర్వహించారు. శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో చండీహోమం నిర్వహించారు.
- మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో ఆదివారం దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకపూజలు చేశారు.


మద్దిగట్లలో..


జిల్లాకేంద్రంలోని వాసవీ ఆలయంలో..

దేవరకద్ర మండల కేంద్రంలో పోచమ్మ ఆలయం ప్రాంగణంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపం వద్ద బతుకమ్మ ఆడారు. వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పర్వతాపూర్ మైసమ్మ ఆలయం వద్ద..


జడ్చర్లలో అమ్మవారి ప్రతిష్ఠ


రాజాపూర్‌లో బాలత్రిపురసుందరీ దేవికి ప్రత్యేకపూజలు

టీపీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక





మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో టీపీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా విజయ్‌కుమార్, కేశవులు హాజరయ్యారు. కాగా జిల్లా అధ్యక్షుడిగా మరికంటి బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌భూషన్ ఎన్నికయ్యారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శిగా దండు చెన్నప్ప, కార్యనిర్వహక అధ్యక్షుడిగా సోమనాథ్, కోషాధికారిగా దండు రాఘవలను ఎన్నుకున్నారు.

అబ్దుల్‌కలాం సేవలు మరువలేం



పాలమూరు: ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని ఎన్‌టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం రెడ్‌క్రాస్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, బెక్కెం జనార్దన్, జగపతిరావు, రమణయ్య, చంద్రశేఖర్, బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని జనతారూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి సొసైటీ నిర్వాహకుడు జహంగీర్ పాష పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలు మరువలేమన్నారు. సొసైటీ సభ్యులు కుర్షిత్‌బేగం, సుంకన్న, వీరేశరత్న, భాస్కర్, వెంకటయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సీఎం కేసీఆర్ బీ ఫాం ఇవ్వడంతో బీ ఆర్‌ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం న్యూటౌన్‌చౌరస్తాలో బాణసంచా కాల్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నర్సిములు, వైస్‌చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నవాబుపేట: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీ బీ ఫామ్ అందుకోవడంతో బీఆర్‌ఎస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ మండలకేంద్రంలో ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, నవాబుపేట సర్పంచ్ గోపాల్‌గౌడ్ ఉన్నారు.

మెనిఫెస్టో ప్రకటనపై హర్షం

భూత్పూర్: మండలంలోని గామాల్లో నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ బీ ఫాం అందజేయడంతో సంబురాలు చేసుకున్నారు.

జడ్చర్ల: మెనిఫెస్టో ప్రకటనపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

మహమ్మదాబాద్: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మెనిఫెస్టో విడుదలపై సంబురాలు చేపట్టారు. భిక్షపతి, వెంకటయ్య, అంజి, బాలయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.


కర్వెనలో బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక ఫాం హౌస్‌లో బీజేపీకి చెందిన మహిళా నాయకురాళ్లు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రాల్లో మెనిఫెస్టోతో పాటు..ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి బీఫారం అందజేసిన సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమూలంగా అభివృద్ధి చేస్తాం


మాట్లాడుతున్న సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్ రూరల్: నియోజవర్గ అభివృద్ధి పేరిట మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ట్రైలర్‌కే పరిమితమయ్యాడని.. తాము అధికారంలోకి వచ్చాక సమూలంగా అభివద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన రహదారిపై కప్పు సాసర్, హైమాస్ట్ లైట్లు వంటి పైపై మేకప్‌లు వేసి జేబులు నింపుకొని సొంత ఆస్తులను భారీగా పెంచుకున్న మంత్రి నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మంత్రికి సవాల్ విసిరారు.

సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

అసెంబ్లీ సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం పార్టీలు మారి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన వారికి అసెంబ్లీ టికెట్లు ఇవ్వడం తగదని అన్నారు. దరఖాస్తు గడువు ముగిశాక కాంగ్రెస్‌లో చేరిన వారి పేర్లు తెరపైకి వస్తున్నాయని, వారికి టికెట్లిస్తే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి న్యాయం చేయాలని రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఉబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ బురుజు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సముచిత న్యాయం

చిన్నచింతకుంట: కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కౌకుంట్ల మండలం దాసర్‌పల్లిలో వివిధ పార్టీలకు చెందిన 150 మంది కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు కిషన్, మాసిరెడ్డి, అంజల్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎదిర మున్సిపల్ వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, మాజీ మార్కెట్ చైర్మన్ అమరేందర్‌రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ పాల్గొన్నారు.

నవాబుపేట: డీసీసీ అధికారప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి ఆదివారం లోకిరేవులో ప్రచారం నిర్వహించారు.

భూత్పూర్: పట్టణంలోని అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామికి పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు.

అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేపట్టారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, హేమవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గండేడ్: వికారాబాద్ డీసీసీ రామ్మోహన్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారావు ఉన్నారు.

మిడ్జిల్: కంచన్‌పల్లి, బైరంపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఆదివారం టీపీసీసీ కార్యదర్శి అనిరుద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. **భూత్పూర్:** కర్వెనకి చెందిన 20 మంది డీసీసీ అధ్యక్షుడు జి. మధుసుదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల ఉపాధ్యక్షుడు కె. తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊటకుంటకు అవార్డు



బాలానగర్: ఊటకుంట తండాను ఉత్తమ పంచాయతీ అవార్డు వరించింది. అభివృద్ధి తదితర అంశాల ఆధారంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే ఈ అవార్డుకు ఎంపికైనట్లు సర్పంచ్ లలిత తెలిపారు. ఆదివారం ఢిల్లీలో అక్కడి మంత్రి వీరంజిత్ రవిజీ, అకాడమీ సభ్యులు నల్లా రాధాకృష్ణ, కాన్సిరామ్ సోదరి స్వరణ్ కౌర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు వివరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల (1997 బ్యాచ్) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యాంకర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏబీఎల్ రవికుమార్, రాజుయాదవ్, నాగరాజు, లావణ్య, వెంకటేష్, మృత్యుంజయ, కరుణాకర్ ఉన్నారు.

అవస్థల 'పాలు' అవుతామని ఆందోళన

- గ్రామాల నుంచి పాలు వద్దనడంతో ఆవేదన చెందుతున్న పాడిరైతులు


బీబీనగర్‌లో పాలకేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న పాడి రైతులు

రాజాపూర్: బాలానగర్, రాజాపూర్ మండలాల్లో ఎక్కువగా పాడిని నమ్ముకుని రైతులు జీవిస్తుంటారు. కానీ ఇప్పుడు వారి కుటుంబాల్లో ఇప్పుడు పరేషాన్ మొదలైంది. కారణం ఉన్నట్టుండి గ్రామాల నుంచి పాలు పంపొద్దని అధికారులు ఆదేశించడమే అని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వ సంస్థ అయిన విజయడైరీకి మండలంలోని బీబీనగర్, ఈద్గాన్‌పల్లి, మల్లేపల్లి, తిర్మలాపూర్, రాఘవాపూర్, రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, చొక్కంపేట్ తదితర గ్రామాల పాడి రైతులు రోజు రెండు వేలకు పైగా లీటర్ల పాలు పోస్తూ ఉపాధి పొందుతున్నారు. అయితే గత 20 రోజులుగా గ్రామాల్లో నుంచి పాలు తీసుకోవద్దని విజయడైరీ ఉన్నతాధికారులు గ్రామాల్లోని పాల కలెక్షన్ కేంద్రాల్లో పాలమిత్రలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నట్టుండి పాలు వద్దంటే తాము రోడ్డున పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్దామన్నా ఎన్నికల కోడ్ అమలులో ఉందని.. దీంతో అదనుగా చూసుకుని అధికారులు తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పాలు ఎక్కువ అయ్యాయని తీసుకోమని చెబుతున్నారని అంటున్నారు. కాగా పాడినే నమ్ముకున్న తమకు అన్యాయం చేయొద్దని కోరుతున్నారు.

అధికారులు వద్దనడం వల్లే..

విజయడైరీకి పాలు పెంచే విధంగా మా బీఎంసీయూ నుంచి రూ. 30 లక్షలు ఆసక్తి కలిగిన గల రైతులకు లోన్ ఇచ్చాం. ఈక్రమంలోనే రైతులు విజయడైరీకి పాలు పంపిస్తున్నారు. అయితే అకస్మాత్తుగా పాలు పెరిగాయి. దీంతో ఉన్నతాఅధికారులు బీఎంసీయూల నుంచి పాలు తగ్గించాలని మాకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో రైతులకు ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. – వెంకట్‌రెడ్డి, డైరీ మేనేజర్ జడ్చర్ల

వద్దనడం సరికాదు

వ్యవసాయం చేస్తే సక్రమంగా పంటలు రావడం లేదు. పాడిని నమ్ముకుని రూ. లక్షలు ఖర్చు చేసి జెర్సీ ఆవులు తెచ్చుకున్నాం. వాటిద్వారా వచ్చే పాలను విజయడైరీ జడ్చర్ల బీఎంసీయూలో పోస్తున్నాం. కానీ ఇప్పుడేమో ఉన్నట్టుండి పాలు పంపొద్దని చెబుతున్నారు. ఇలా చేయడం సరికాదు. మా పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు.
– గోవింద్‌నాయక్, సర్పంచ్ బీబీనగర్, పాడిరైతు

ఎవరికి చెప్పాలో అర్థ కావడం లేదు

మా గ్రామంలోని పాలకేంద్రం కోడ్‌నెంబర్ తీసేశారని చెబుతున్నారు. సెంటర్‌కూడా ఎత్తేస్తారేమో తెలియడం లేదు. పాడిని నమ్ముకుని జీవిస్తున్న మాకు ప్రస్తుతం ఏం చేయాలో తెలియడం లేదు. మా బాధ ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.
– జటావత్ విజయలక్ష్మి, పాడిరైతు సేవ్యానాయక్‌తండా

పథకాలను వందరోజుల్లో అమలు చేస్తాం



జడ్చర్ల: కాంగ్రెస్‌గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని టీపీసీసీ సెక్రటరీ అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన గంగాపూర్‌లో లక్ష్మీచెన్నకేశవ స్వామిని దర్శించుకుని స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను తీసుకెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాము ప్రకటించిన పథకాలు అమలు కాకపోతే నిలదీయవచ్చన్నారు. జడ్చర్లలో బీఆర్‌ఎస్ నాయకుల అవినీతి పెరిగిపోయిందన్నారు. అరాచక పాలనకు త్వరలోనే ముగింపు పలకాలన్నారు. జడ్చర్లను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విఫలం అయ్యారన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, సర్పరాజ్, టీవీగౌడ్, గంగ్యానాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేత శివకుమార్‌తో అనిరుధ్ రెడ్డి మంతనాలు

జడ్చర్ల: తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ నేత శివకుమార్‌తో టీపీసీసీ సెక్రటరీ అనిరుధ్‌రెడ్డి ఆదివారం జడ్చర్లలోని మంతనాలు జరపడం చర్చనీయాంశంగా మారింది. ప్రచారంలో భాగంగా ఆయన శివకుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని స్వాగతించారు. కాగా శివకుమార్ మౌనం వహించారు. అయితే మౌనం అర్ధాంగికారమన్న సంకేతాలు వెలువడ్డాయని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.